కర్నూలు । నంద్యాల
వార్త
27 డిసెంబరు 2022 మంగళవారం పేజీలు 4

# భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మూకు స్వాగతం పలికిన టీజీ వెంకటేష్.

**: శివాజీ స్ఫూర్తి కేంద్రంను సందర్శించిన రాష్ట్రపతి**



**కర్నూలు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** శ్రీశైలం పర్యటన సందర్భంగా శ్రీశైలం లోని శివాజీ స్ఫూర్తి కేంద్రం సందర్శనకు వచ్చిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ కు శివాజీ స్ఫూర్తి కేంద్రం అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఘనంగా స్వాగతం పలికారు .ఈ సందర్భంగా గిరిజన విద్యార్థులు నృత్యం చేస్తూ భారత రాష్ట్రపతికి స్వాగతిం చారు .ఈ కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ తమిళ సాయి సౌందరాజన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొట్టు సత్యనారాయణ, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ,రోజా ఎంపీలు పోచ బ్రహ్మానందరెడ్డి,డాక్టర్ సంజీవ్ కుమార్ తో పాటు అధికారులు ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా శివాజీ స్ఫూర్తి కేంద్రం విశిష్టతను,కార్యక్రమాలను శివాజీ స్ఫూర్తి కేంద్రం అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ భారత రాష్ట్రపతికి వివరించారు. అనంతరం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సమగ్రంగా పరిశీ లించారు. శివాజీ స్ఫూర్తి కేంద్రం విశిష్టత, సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. శివాజీ స్ఫూర్తి కేంద్రం పరిశీలన అనంతరం రాష్ట్రపతి ద్రౌపతి గిరిజన బాలికలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గిరిజన మహిళ లతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిం చారు .ఈ సందర్భంగా గిరిజన ప్రజలు, విద్యార్థుల స్థితిగతులను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రం సందర్శనకు వచ్చిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు శివాజీ స్ఫూర్తి కేంద్రం అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ జ్ఞాపికను బహుకరించారు.

# అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన రాష్ట్రపతి

**శ్రీశైలంప్రాజెక్టు, ప్రభాతవార్త :** ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండవదైన శ్రీమల్లికార్జునస్వామి,అష్టదశశక్తి పీఠాలలో ఆరవ శక్తిపీఠమైన శ్రీభ్రమరాంబదేవి వెలసిన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను సోమవారంనాడు బారతదేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము శ్రీశైలం భ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం రాష్ట్రపతి ద్రౌపతిముర్ము,తెలంగాణ గవర్నర్ తమిల్ సై సౌందర్‌రాజన్‌తోకలసి శ్రీశైలక్షేత్రంలోరూ.43.08 కోట్లతో ప్రసాద్ స్కీం క్రింద చేపట్టిన వివిధ అబివృద్ధి పనులను బారతదేశ రాష్ట్రపతి ద్రౌపతిముర్ము రిబ్బన్ కట్ చేసి శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు.





శ్రీశైలం మహపుణ్యక్షేత్రంను సోమవారం నాడు బారతదేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు.ముందుగా వారు సుని న్నపెంట హెలిపా ్యడ్‌కు ఉదయం 11.45 గంటలకు చేరుకున్నారు. బారతరాష్ట్రపతి ద్రౌపతి ముర్ము వెంట తెలంగాణా రాష్ట్ర గవర్నర్ తమిల్‌సై సౌందరాజన్ వచ్చారు. సున్నిపెంట హెలిప్యాడ్ వద్ద రాష్ట్రపతి ముర్ముకు తెలంగాణా గవర్నర్ తమిల్‌సై సౌందర్ రాజన్ ఘనస్వాగతం పలికారు. తదుపరి ఏపి ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రివర్యులు కొట్టు సత్యనారయణ, ఆర్దిక,ప్రణాళిక,శాసనసభ వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్,బారత పర్యాటక అబివృద్ధి,సాంస్కృతికశాఖ మంత్రివర్యులు కిషన్‌రెడ్డి,నంద్యాల పార్లమేంటు సభ్యులు పోచా బ్రహ్మనంధరెడ్డి, స్థానిక ఏమ్మేల్యే శిల్పాచక్రపాణి రెడ్డి,స్పెషల్ చీప్ సెక్రటరి ప్రవీణ్‌కుమార్,ఏడిజిపి ఎల్‌ఎల్‌ఓ రవిశంఖర్,నంద్యాల జిల్లా కలేక్టర్ మునజీర్ జిలానీ సామూన్,జిల్లా ఎస్పి రఘవీర్‌రెడ్డిలు స్వాగతం పలికారు.తదుపరి సున్ని పెంట హెలిప్యాడ్ నుండి రోడ్డుమార్గం గుండా 12.45 గంటలకు శ్రీశైలంకు చేరుకున్నారు.ఆలయ రాజగోపురం వద్ద గవర్నర్ తమిల్‌సై సౌందర్ రాజన్,ఏపి ఉప ముఖ్యమంత్రి కోట్టు సత్యనారయణ, పర్యాటకశాఖ మంత్రివర్యులు ఆర్.కె.రోజారెడ్డి, దేవదాయశాఖ కమీషనర్ హరిజవహర్‌లాల్,దేవస్థానం ఈఓ ఎస్.లవన్న, దర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి,

• వివరాలు 4లో

## పింఛన్లను తొలగించడం.. ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు

: స్పందన కార్యక్రమం లో కలెక్టర్
: పింఛన్ల విషయంలో జాగ్రత్తగా విచారణ చేయండి
: ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్‌లను ఆదేశించిన కలెక్టర్



**కర్నూలు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** అర్హులైన వారి పింఛన్లను తొలగించడం ప్రభుత్వ ఉద్దేశ్యం కాదని, పింఛన్లకు సంబంధించి నోటీసులు జారీ చేసిన వారి విషయంలో జాగ్రత్తగా విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ పి కోటే శ్వర రావు ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశిం చారు. సోమవారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో నిర్వ హించిన స్పందన కార్యక్రమం లో ప్రజల నుండి సమస్యలకు సంబంధించిన వినతులను కలెక్టర్ స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి తో పాటు జిల్లా అధికారులు,మండలాల్లో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.అర్జీల స్వీకరణ అనంతరం కలెక్టర్ స్పందన అర్జీల పరిష్కారం, ఇతర అంశాలపై జిల్లా అధికారులతో నేరుగాను, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారి పింఛన్లను తొలగించడం ప్రభుత్వ ఉద్దేశ్యం కాదన్నారు . అర్హత ఆధారంగా పింఛన్లు మంజూరు అవుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు.. నోటీసులు అందిన వారు అర్హతకు సంబంధించిన..

2లో

## టిటిడి ఈవో ధర్మారెడ్డి.. కుటుంబానికి మనోధైర్యం

**: రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి**



**జూపాడుబంగ్లా, డిసెంబర్ 26. ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం కార్య నిర్వాణాధికారి ధర్మారెడ్డి కుమారుడు ఏవి చంద్రమౌళిరెడ్డి గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐదవ రోజైన సోమ వారం రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి పారుమంచాల గ్రామానికి చేరుకుని ధర్మారెడ్డిని పరామర్శించి,వారి కుటుంబానికి మనో ధైర్యం చెప్పి చంద్రమౌళిరెడ్డికి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రమౌళి రెడ్డి అకాల మరణం యుతరానికి తీరని లోటన్నారు. ధర్మారెడ్డి పుత్రశోకం చూస్తే కడుపు తరుక్కుపోతుందన్నారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న చంద్రమౌళిరెడ్డి చిన్న వయస్సులో ఇలా అర్థాంతరంగా అందరికి దూరమవ్వడం విచాకరమ న్నారు. పుత్రశోకం నుంచి త్వరగా కోలుకునే విధంగా మనోనిబ్బరాన్ని ఆ భగవంతుడు ధర్మారెడ్డికి ప్రసాదించా లని కోరుకున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి కరు మూరి వెంకట నాగేశ్వరావు, రవాణా శాఖ మంత్రి విశ్వరూప్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజా, రాష్ట్ర పురపాలక శాఖ కమీషనర్ వై.శ్రీలక్ష్మి, ఏపిపిఎస్ చైర్మెన్ గౌతమ్ సవాంగ్, ఐడిసిఎస్ (కంటోన్‌మెంట్) సిఈఓ సుజాత, తెలంగాణ సివిల్ సప్లై ఎండి సత్యనారాయణ రెడ్డి, బెంగుళూరు పోలీస్ కమీషనర్ పెన్నా ప్రతాపరెడ్డి, కర్నూల్ మేయర్ బివై రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిలు ధరా మరెడ్డిని పరామర్శించి,వారి కుటుంబానికి తమ ప్రగాడా సానుభూతి తెలుపుతూ పుత్రశోకం నుండి త్వరగా కోలుకోవాలిని చెప్పారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే ఐజయ్య,ఐఎస్ అధికారి ప్రితమ్‌రెడ్డి, కర్నూల్ మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజా, టిటిడి ధర్మప్రచార పరిషత్ చైర్మెన్ పెంచలయ్య, రాష్ట్ర రజక సంఘం నాయకులు వాడాల నాగరాజు, రాజ పుష్పా కన్‌స్ట్రక్షన్ ఎండి జయ చంద్రా రెడ్డిలు ధర్మారెడ్డిని ఓదార్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రుల వెంట జిల్లా వ్యసాయాధికారి హెహన్ రావు, ఎటలు వెంకటరంగారెడ్డి ,కృష్ణా రెడ్డి ఎడిఎలు తదితరులు ఉన్నారు.









## గాంధీజీ కలలు కన్న.. స్వరాజ్యం.. ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యం..!

**- గజ్జహళ్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం : మంత్రి గుమ్మనూరు**



**ఆలూరు,హొళగుంద,డిసెంబరు 26,ప్రభాతవార్త :** మహాత్మ గాంధీజీ కలలు కన్న..గ్రామ స్వరాజ్యం..ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యమని..రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజర య్యారు. మంత్రి జయరాంకు గ్రామంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా పూలమాలతో స్వాగతం పలికారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతుభరోసా,గ్రామ సచివాలయ కేంద్రాలను సర్పంచ్ ఆరుబట్ల నాగమ్మ,వైస్ ఎంపిపి మహదేవమ్మ,మండల కన్వీనర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా,మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామిలతో కలిసి మంత్రి జయరాం ప్రారంభోత్సవం చేశారు. ఈ సంద ర్భంగా గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి జయరాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసచివాలయ,రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు ఏ సమస్య వచ్చినా సమస్యను పరిష్కరించి మా ప్రభు త్వం ఉందని భరోసా కల్పించాలని మంత్రి సూచిం చారు. అలాగే మంత్రి జయరాంకు గ్రామస్తులు తమ గ్రామంలో సిసిరోడ్లు,డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉంద న్నారు. చిన్నపాటి వర్షం వస్తే వీధులన్నీ బురదమ యంగా మారి కాలనీవాసులు నడవడానికి కూడా లేకుండ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అలాగే గ్రామంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రధాన రహదారి పక్కనున్న డ్రైనేజీ కాలువకు కల్వర్టు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలో జగనన్న ఇళ్లు లేనివారికి ఇంటిస్థలాలు ఇవ్వాలని మంత్రిని కోరారు. అందుకు స్పందించిన మంత్రి జయరాం అర్హులైన వారు గ్రామ సచివాల యాల్లో దరఖాస్తు చేసుకుంటే తప్పకుండ మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా..అర్హులైన వారి ఇంటికి ఎంత లబ్ధి చేకూరిందని మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు అబివృద్ధి సంక్షేమ పథకాలు అందని వారుంటే వారి వివరాలు సేకరించి వారికి పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బంది, వాలంటరీలకు ఆదేశించారు. గ్రామంలోని దర్గా మరమత్తుల కోసం మంత్రి జయరాం,సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామిలు రూ.50వేలు అంద చేశారు. గ్రామంలోని పోతులింగేశ్వర స్వామి దేవాల యం నుండి బస్టాండ్ వరకు రూ.15లక్షల వరకు సిసి రోడ్డుకు ప్రణాళికలు సిద్ధం చేసి కల్వర్లు కోసం రూ.5లక్షలతో ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు. గడప గడప కార్యక్రమం సందర్భంగా ఆలూరు సిఐ ఈశ్వరయ్య ఆద్వర్యంలో హొళగుంద ఎస్ఐ అబ్దుల్ జహీర్, చిప్ప గిరి ఎస్ఐ మల్లికార్జునలు బందోబస్తు ఏర్పాటు చేశారు. నియోజకవర్గ పరిశీలకుడు సుబ్బారెడ్డి,జడ్‌పి చైర్మన్ బావ శేషప్ప,మాజీ ఎంపిటిసి కెంచప్ప,సర్పంచ్ తనయుడు గిరిమల్ల,సింగిల్‌విండో చైర్మన్ వందవాగిలి మల్లికార్జున,వందవాగిలి మేలిగిరి, మాజీ జడ్‌పిటిసి రామ్‌భీమ్‌నాయుడు, అగ్రికల్చర్ బోర్డు చైర్మన్ ఇంగళదహాలు మల్లికార్జున,హెబ్బటం మాజీ సర్పంచ్ అయ్యాళప్ప,కోగిలతోట వెంకటేష్, ఎల్లార్తి గిరి, మార్లమడికి చంద్ర,గ్రామ సచివాలయ సిబ్బంది హేమావతి, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## వందకుపైగా గొర్రెలు మృతి

- రూ.15లక్షలు నష్టం



**హొళగుంద,డిసెంబరు 26,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో వందకుపైగా గొర్రెలు మృతిచెందిన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. గొర్రెల కాపర్లు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. సోమవారం సాయంత్రం 63డిపి కాలువను దాటడానికి వెళ్లి నీటిలో ఇరుక్కుని వందకుపైగా గొర్రెలు మృతిచెందినట్లు భాదితులు వాశప్ప,సిద్దప్ప, ముంజప్పలు తెలిపారు. వీరిస్వస్థలం కర్ణాటకలోని బెలగాం జిల్లా నిప్పున తాలుక సౌందోలాగ గ్రామం నుండి 6నెలల క్రితం మూగజీవులకు మేత మేపేందుకు వచ్చినట్లు తెలిపారు. నీటిలో ఇరుక్కుని వందకు పైగా గొర్రెలు మృతిచెందడంతో రూ.15 లక్షలు నష్టం వాటిల్లినట్లు కన్నీటి పర్యాంతమ య్యారు. మా జీవనోపాధి గొర్రెలు మేపడమేనని కావున గొర్రెప కాపర్లను ప్రభుత్వం ఆదుకోవాలని భాదితులు కోరుతున్నారు.



## రాష్ట్రంలో అభివృద్ధి అంటే టిడిపి పేరు చేప్పలి




**ఎమ్మిగనూరు. డిసెంబర్26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అభివృద్ధి ప్రభుత్వం ఏది అంటే ఒక్క టీడిపి ప్రభుత్వం తప్ప ఏ ప్రభుత్వం వచ్చినా పనులు చేయాలేరని టీడిపి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం జాతీయ టీడిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 15వవార్డు టీడిపి నాయకులు, కార్యకర్తలుతో జెండావిష్కరణ చేసి టీడిపి వ్యవస్థాకులు క్రీశే ఎన్‌టీఆర్, క్రీశే మాజీ మంత్రి బివి మోహన్‌రెడ్డిల చిత్రపటాలకు పూలామాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామిలు అమలు చేయకుండా ఇదేంటని ప్రశ్నించిన నాయకులు, ప్రజలపైనా తప్పుడు కేసులు బనాయించి భయాభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు, అన్నోస్తున్నాడు మంచి రోజులు వస్తాయని చెప్పి అన్న వచ్చి సూమారు మూడన్నర సంవత్సరాలు గడిచిన కూడా మంచి రోజులు ఎక్కడ దరిదాపులో కూడా కనబడటం లేదని ఎద్దేవా చేశారు, అదేవిధంగా వార్డులోని ప్రజలకు కావాలసిన సమస్యలను అడిగి తెలుసుకోన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని ఇసుక, మాఫియా ద్వారా నిరుపేదలు సోంత ఇల్లు కట్టుకోలేక పోతున్నారని కూలి పనులు చేస్తున్న వారుకూడా పనులు లేక వలసలకు వెళ్లుపోతున్నారని కాలనీ ప్రజలు బివికి తెలిపారు.నిత్యవసర ధరలు పెరగడనికి ముఖ్యకారణం వైసీపి ప్రభుత్వంన్నారు. ఆర్‌టిసి చార్జిలు, డిజిల్ , పెట్రోల్ ధరలు పెంచారు, ఇలాంటి ప్రభుత్వని చరిత్రలో చూడలేదని అభివృద్ధి పేరిట ప్రజలకు వందల్లో వేసి వారి నుండి ట్యాక్సుల పేరిట వేలు, లక్షల్లో వసూలు చేస్తూ సామాన్య ప్రజల నడ్డి విరిస్తూ బ్రతుకు భారం అయ్యే విధంగా పరిపాలన కోనసాగిస్తున్నారన్నారు. గిట్టు బాటు ధరలు నిలకడలేని పాలన, రాజధాని రాజకీయాలు వంటి ఏ రకమైన సమస్య ఉందో అని అడిగి తెలుసుకోని 9261292612 ఫోన్ మెబైల్ నుండి మిస్డ్ కాల్ ఇప్పిస్తున్న బివి జయనాగేశ్వరరెడ్డి .ఈకార్యక్రమంలో ముల్లా కల్లిముల్లా,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## ఇంజన్‌పేలి కారు.. పూర్తిగా దగ్ధం..!

**- తృటిలో తప్పిన ప్రాణాలు**




**నంద్యాల విద్య, డిసెంబరు 26, ప్రభాతవార్తః** నంద్యాల-కర్నూలు జాతీయ రహదారిపై సోమవారం ఒక కారు పూర్తిగా దగ్ధమయిపోయింది. నంద్యాల నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఈ కారు తమ్మరాజుపల్లె ఘాట్ దిగువలో అదుపుతప్పి సైడ్‌వాల్ ఢీకొట్టడం వల్ల ఇంజన్‌పేలి పూర్తిగా కారు దగ్ధమయింది. అందులో వున్న వారు వెంటనే కారు దిగారు. ఏవరికి ఎలాంటి ప్రాణాపాయం లేకుండా బయటపడ్డారు. సంఘటనను పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. ఫైర్ స్టేషన్‌కు ఫోన్‌చేయగా సిబ్బంది వచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. ఇంజన్ పేలడంతో అందులో వున్న పెట్రోల్ పూర్తిస్థాయిలో మంటలు చేలరేగాయి. సుమారుగా గంటపాటు ఫైర్ సిబ్బంది మంటలను అర్పేప్రయత్నం చేశరు. పాణ్యం పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మొబైల్ ఆధార్ కేంద్రాలు..!

**కర్నూలు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** కర్నూల్ జిల్లా పరిదిలో అన్నీ మండలాలు మరియు మునిసిపాలిటీలలో స్కూల్స్ లో సచివాలయల పరిధి లో మొబైల్ ఆధార్ కేంద్రాలు నిర్వహించడం జరుగు తుందని, కావున ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కర్నూల్ జిల్లా కల్లెక్టరు కోరారు. ఈ నెల 27.12.2022 తేదీ నుండి 30.12.2022 వరకు జరిగే ఈ కార్యక్రమం సంబంధించి ఎంపిడివోలు, మరియు మునిసిపల్ కమిషనర్లు తప్పనిసరిగా కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి పంపించాలి జిల్లలో 61 ఆధార్ కేంద్రాలు ఉన్నాయి. ఈ ఆధార్ కేంద్రాలు మండల మరియు మునిసిపాలిటి పరిది లో అన్ని సచివాలయాలలో నమోదు కు ఏర్పాట్లు చేయబడును, కొత్తగా ఆధార్ నమోదు చేయుట, ఆధార్ నమోదు పూర్తయి ఆధార్ కార్డు లేనివా 5.సం. లు నుండి 15 సంవత్సరాల లోపు బాల బాలికలు, ఇంటి చిరునామా, మొబైలు నెంబర్ ఫోటో మార్చుకోదల్చిన వారు, అదేవిధంగా వేలిముద్రలు వంటి బయోమెట్రిక్ అప్డేట్ చేయించుకోదల్చిన వారు ఈ ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆదే విధంగా 2010 నుండి 2016 సం. ల మధ్య ఆధార్ నమోదు చేసుకొని. తర్వాత ఒక్కసారి కూడా ఆధార్ కేంద్రాలలో అప్డేట్ చేయించు కోనివారు, విధిగా ఆధార్ కేంద్రాలను సందర్శించాలని, ఆధార్ డాక్యుమెంట్స్ అప్డేట్ చేసుకోవాలని కోరడమైనది. ఈ ఆధార్ నమోదు ప్రక్రియ సంబంధించి అన్ని గ్రామలో మరియు మునిసిపాలిటీలలో ఎంపిడివోలు, మునిసిపల్ కమిషనర్లు ప్రచారం నిర్వహించి అవసరమైన అందరికి ప్రజలకి స్కూలు పిల్లలకి లబ్దిపొందే విదంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించడమైనది.

## పింఛన్లను తొలగించడం..
# ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు

**(మొదటి పేజీ తరువాయి ) :** పత్రాలను గ్రామ, వార్డు సచివాలయంలో సమర్పిస్తే పింఛన్లు రద్దు కావని కలెక్టర్ తెలిపారు.. నోటీసులు ఇచ్చిన వారికి సంబంధించి నిబంధనల ప్రకారం డీటైల్డ్ గా విచారణ జరిపి ఈ నెల 28 వ తేదీ లోపు నివేదిక ను సమర్పించాలని కలెక్టర్ ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు. ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట సుబ్బయ్య ను ఆదేశించారు.. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి జనవరి, జూలై మాసాల్లో అందించడం లో భాగంగా జిల్లాలో 8860 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేయడం జరుగుతోందని కలెక్టర్ వెల్లడించారు.. స్పందన కార్యక్రమం పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు... స్పందన కార్యక్రమం పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, ప్రజల సమస్యలను సీరియస్ గా తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జిల్లా మండల స్థాయి అధికారులు స్పందన కార్యక్రమానికి కచ్చితంగా హాజరుకావాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని కచ్చితంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు వివిధ సమస్యల పై సుదూర ప్రాంతాల నుంచి స్పందనలో ఇచ్చిన అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత కాలంలోనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు... స్పందన అర్జీల పరిష్కారానికి సంబంధించి మొక్కుబడిగా ఎండార్స్మెంట్ ఇవ్వకుండా, అర్జీలో ఉన్న ప్రతి పాయింట్ కు సమాధానం ఇస్తూ, స్పష్టంగా స్పీకింగ్ ఆర్డర్ ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రస్తుతం 8 దరఖాస్తులు రీ ఓపెన్ అయ్యాయన్నారు.. రీ ఓపెన్ అయిన శాఖల అధికారులు జాయింట్ కలెక్టర్ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రజలు తెలియక ఒక శాఖ అర్జీని ఇంకో శాఖకు పంపిస్తే, తమ శాఖకు సంబంధం లేదని తిప్పి పంపకుండా ఆ అర్జీ ని సంబంధిత శాఖ కు పంపించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. సచివాలయాలకు పదేపదే తిప్పించుకుంటున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ అంశం మీద సచివాలయ ఉద్యోగులపై ఫిర్యాదులు రాకుండా సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జెడ్పి సీఈఓ, ఎంపిడిఓ లు, తహసిల్దార్ ల ను ఆదేశించారు..హౌసింగ్ బిల్లు కు త్వరితగతిన చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, బిల్లుల చెల్లింపులకు సంబంధించి హౌసింగ్ సిబ్బందిపై ఫిర్యాదులు రాకూడదని కలెక్టర్ హౌసింగ్ పిడిని ఆదేశించారు..

## క్రీడలలో సత్తా చాటిన గోనెగండ్ల కేజీబీవీ విద్యార్థినీలు

**గోనెగండ్ల డిశంబరు 26 ప్రభాతవార్త :** రాష్ట్ర స్థాయి క్రీడలలో గోనెగండ్ల కేజీబీవీ విద్యార్థినీలు తమ ప్రతిభ చాటినట్లు పాఠశాల ప్రత్యేక అధికారి విద్యావతి,పీఈటీ టీచర్ కళ్యాణి తెలిపారు.ఎస్‌జీఈ నిర్వహించిన పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాఫ్ట్‌బాల్‌లో అండర్ 19లో శరణీ,అండర్ 17లో విజయలక్ష్మి,అండర్14లో రాజేశ్వరి,సుమలత,వెయిట్ లిఫ్టింగ్‌లో అ ండర్17లో సుమిత్ర,అండర్ 19లో శరణ్య,రాధిక,అథ్లెటిక్స్‌లో అండర్ 19లో 200 మీటర్లు,400 మీటర్లు పరుగుపందెంలో శరణ్య, పవర్ లిఫ్టింగ్‌లో అండర్ 17లో సుమిత్ర, సుమియాలు, త్రోబాల్ అండర్ 19లో పద్మావతి,మోగాలో పూజ,క్యారమ్స్‌లో శ్యామల,టెన్నిస్, వాలీబాల్‌లో ఉమ,బేస్‌బాల్ అండర్ 17లో సుగుణ,అండర్ 14లో రాజేశ్వరిలు రాష్ట్ర స్థాయి తమ ప్రతిభను చాటారన్నారు.వీరు జాతీయ స్థాయికి ఎదుగాలని కోరుతున్నట్లు వారు తెలిపారు.వారిని పాఠశాలలో అభినందించారు.ఈకార్యక్రమంలో పాఠశాల సిబ ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న మరో ప్రమాదం..

**మిడుతూరు, డిశంబర్26, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరు పీరు సాహెబ్‌పేట గ్రామాల మధ్య ఉన్న బండల ఫ్యా క్టరీ ప్రధాన రహదారి పక్కన పొలంలో విద్యుత్ స్తంభం వల్ల కనిపించని ప్రమాదం పొంచి ఉంది. రహదారికి అత్యంత సమీపంలోని పొలంలో విద్యుత్ స్తంభంపైన విరిగి ఉంది. కాగా అది తీగల పట్టుతో కింద పడకుండా ఉంది. అలాగే విరిగిన స్తంభానికి విద్యుత్ తీగల అనుసంధానం చేసే యు.ఆకారంలో ఉన్న ఆంగ్లర్ ఉండడం వల్ల దాని బరువుతో ఎప్పుడైనా విరిగిన స్తంభం కిందకు పడే ప్రమాదం ఉంది. ఇది జరిగితే రాత్రి సమయంలో రహదారిపై తిరిగే వాహనదారులకు పాదచారులకు ప్రమాదంబారిన పడే అవకాశం ఉంది. ఇటీవల ఈ ప్రాంతానికి వంద అడుగుల దూరంలో ఒక వ్యక్తికి కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు తగిలి కొన ఊపిరితో ప్రాణాలతో బయటపడ్డాడు. మరో ప్రమాదం జరగకుండా అధికారులు స్పందించి విద్యుత్ స్తంభం మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## పారిశుద్ధ్య టెండర్ ప్రక్రియలో జాప్యం తగదు

**కౌతాళం, డిశంబర్26, ప్రభాతవార్త ;** కౌతాళం మేజర్ గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య టెండర్ ప్రక్రియలో జాప్యం ఎందుకు చేస్తున్ననరని బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి వై.రామచంద్ర అధికారులను సోమవారం ప్రశ్నించారు. ఈ నెల 7వ తేదీన పత్రికల సమక్షంలో పారిశుద్ధ్యం టెండర్ గురించి నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు మూడు నెలలు అయినా కూడా ఈ విషయంపై స్పందించ లేదన్నారు. కానీ నేటివరకు గ్రామంలో దండోరా గానీ వేయించలేదని, పై అధికారుల దృష్టికి కూడా తీసుకుపోలేదన్నారు. కావునా ఇప్పటికైనా ఈ విషయంపై స్పందించి పారిశుద్ధ్య టెండర్ ప్రక్రియకు సహకరించాలన్నారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్తామన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు.

## గుండెపోటుతో యువకుడు మృతి

**ఎమ్మిగనూరు. డిసెంబర్26 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండల పరిధిలోని గుడెకల్ గ్రామంలోని శ్రీరాం నగర్‌కు చెందిన మల్లికార్జున (36) గుండెపోటుతో సోమవారం మృతి చెందిన సంఘటన చోటుచేసుకోంది. వివరాలోకి వెళ్లితే క్రిస్మస్ సందర్భంగా ఏనుగుబాల గ్రామంలో క్రికెట్ పోటిలకు వెళ్లడు ఆటా అనంతరం ఉరికి వెళ్లలని రావడంతో మల్లికార్జునకి చాతీలో నోప్పిరావడంతో స్నేహితులకు తెలపగా అక్కడె ఉన్నటు ఉండి కుప్పకలపోయాడు వెంటనే ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా వైద్యులు పరిశీలించగా గుండెపోటుతో మరణించడని వైద్యులు తెలిపారు. తల్లిదండ్రులు చెద్దరామన్న, సరస్వతి, మృతినికి బార్య మహేశ్వరి, కూమారులు సిదార్థ,అభిరామ్‌లు ఉన్నారు. చిన్నవయస్సులో మరణించిన సంఘటనను చూసి గ్రామా ప్రజలు శోసంద్రములోకి వెళ్లారు. వైద్యుల సమాచారం మేరకు రూరల్ పోలిసులు కేసునమోదు చేసుకోన్నారు.

## పేద ప్రజల సమస్యలను పరిష్కరించడమే సిపిఐ లక్ష్యం

**-98వ సిపిఐ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా**

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** లక్షలాది మంది ప్రాణత్యాగాలతో ఎన్నో వీరోచిత పోరాటాలు చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన ఘనత సిపిఐదే అని జిల్లా కార్యదర్శి రంగనాయుడు పేర్కొన్నారు. సోమవారం సిపిఐ కార్యాలయంలో 98వ వ్యవస్థాపక కార్యక్రమాన్ని పట్టణ కార్యదర్శి ప్రసాద్ అద్యక్షతన నిర్వహించారు. సీనియర్ నాయకులు సంజీవులు చేతుల మీదుగా కేక్ కటింగ్‌చేసి జెండాను అవిష్కరించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముందు 1925వ సంవత ్సరంలో ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో డిసెంబరు 26వ తేదిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏర్పాటు అయిందన్నారు. నిరుపేద ప్రజలకు కూడ గడ్డు లేనటువంటి వారికి అండగా ఎర్రజెండా ముందుంటుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4 వేల మంది ప్రాణాలు ఇచ్చి లక్షలాది ఎకరాలను పంపిణి చేసిన ఘనత సిపిఐ పార్టీది అన్నారు. దేశ సంపదను అధాని, అంబానీలకు దోచిపెడుతూ కార్మికులను, పేద ప్రజల నడ్డి విరుస్తున్న ఈపాలక వర్గాలకు తగిన సమయంలో బుద్దిచెబుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగరాముడు, ధనుంజయుడు, సోమన్న, చెన్నయ్య, నారాయణమ్మ, ఎర్రిస్వామి, మనోహార్, సోమశేఖర్,చందు, ఖలీల్, కిట్టు, రమణారెడ్డి, సుబ్బరాయుడు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్



**బనగానపల్లెరూరల్,డిసెంబర్26,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డిల ఆదేశాల మేరకు పాతపాడు గ్రామ సర ్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.అనంతరం బెడదల మహేశ్వరరెడ్డి స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఈ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి వారి సమస్యలను అర్జీ రూపంలో తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా బెడదల మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ఎక్కడా కూడా అభివృద్ధి జరగలేదన్నారు.అదే విధంగా పేద ప్రజలకు అవసరమయ్యే నిత్యవసర సరుకులు,విద్యుత్ చార్జీలు,ఆర్టీసీ చార్జీలు, వంటగ్యాస్ తదితర ధరలు ఆకాశన్నంటాయన్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న,యువతకు ఉద్యోగాలు రావాలన్నా,నిత్యవసర వస్తువుల ధరలు పేదలకు అందుబాటులోకి రావాలన్నా అది ఒక చంద్రబాబు నాయుడికే సాధ్యమని కావునా రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని బెడదల మహేశ్వరరెడ్డి ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామనాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేత

**ఆదోనిలీగల్, డిశంబర్26, ప్రభాతవార్త ;** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదోనిలోని యేరూషలేము ప్రార్థనా మందిరం వారు ఫాస్టర్ విక్టర్‌పాల్ ఫిలిప్ ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రి, చిన్నపిల్లల, స్త్రీ ఆస్పత్రులను సందర్శించి రోగులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. క్రీస్తు జననం సువార్తను అందించి రోగులందరి కొరకు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సుగుణరావు, నరేష్, భరత్, డా.కిరణ్, కేఫా, రాజు, టైటస్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## భయం భయం... అటవీ ప్రాంతంలో రోడ్డు ప్రయాణం

**- అసలే నంద్యాల-గిద్దలూరు ఘాట్‌రోడ్డులు ఇరుకు**
**- తాజాగా... గిద్దలూరు, దిగువమెట్ల సమీపంలో దారీదోపిడి**

**నంద్యాల క్రైం. డిసెంబరు 26, ప్రభాతవార్త:** నంద్యాల-గిద్దలూరు జాతీయ రహదారి దట్టమైన అడవి ప్రాంతంలో రోడ్డు ప్రయాణం చేయాలంటే ప్రజల్లో భయం భయం...అసలే ఆ రహదారి ఇరుకైన ఘాట్‌రోడ్డు వందల కిలోమీటర్ల అడవి విస్తరించుకుంది. ఘాట్‌రోడ్డు మలుపులు ఉండడం వల్ల అనేక ప్రమాదాలు ఈప్రాంతాల్లో చోటుచేసుకున్నాయి. దీనికి తోడుగా దారిదోపిడి దొంగలు వాహనాలు అటకాయించి కత్తులు, రాడ్లతో బెదిరించి ప్రయాణికుల దగ్గర వున్న సొమ్మును దోచుకెళ్లిన సంఘటనలు జరుగుతున్నాయి. గతంలో నల్లమల ఘాట్‌లో ప్రయాణం చేయాలంటే గాజులపల్లె సమీపంలో చెక్ నుంచి 10 వాహనాలు కలిసి పంపించేవారు. ఆర్టీసి బస్సులకు పోలీస్ సెక్యూరిటితో ప్రయాణాన్ని సాగించేవారు. ప్రస్తుతం జనాభా ప్రాతిపదికన ప్రజలు ప్రయాణాలు అధికమయ్యాయి. అడపాదడపా దొంగతనాలు తప్పా, ఇంత పెద్ద ఎత్తున దారిదోపిడికి పాల్పడడం జరిగింది. తాజాగా నల్లమల అటవీప్రాంతంలో భారీగా దారిదోపిడి జరిగింది. గిద్దలూరు మండలం దిగువమెట్ట చెక్‌పోస్టు సమీపంలో శనివారం అర్థరాత్రి బంగారు, నగదుతో కారులో వెళ్తున్న వ్యాపారులను గుర్తుతెలియని దుండగలు అడ్డగించారు. ప్లాన్ ప్రకారం ముందే వ్యాపారుల కారును దుండగులు కారులో అనుసరించారు. వెంబడించిన వారులో 5 మంది దుండగులు ఉన్నట్లు తెలుసో ్తంది. వ్యాపారుల వాహనాన్ని నిలిపి అద్దాలు ధ్వంసం చేసి డ్రైవర్‌తో సహా ఐదుమందిపై కర్రలు, రాళ్ళతో దాడిచేశారు. అపై నగదు, బంగారంతో సహా కారును అపహరించారు. నంద్యాల నుంచి నరసరావుపేటకు వెళ్తుండగా ఈఘటన జరిగిందని బాధితులు సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి గిద్దలూరు పోలీసులు వెళ్లి పరిశీలించారు. అయితే గిద్దలూరు మండలం కృష్ణంశెట్టి పల్లె వంతెన వద్ద కారును దుండగలు వదిలి వెళ్లారు. కారులో ప్రయాణించిన వ ్యక్తులను డబ్బును, బంగారాన్ని అపహరించుకుపోయారు. ఇంత పెద్ద మొత్తం దారి దోపిడి జరగడంతో నంద్యాల గిద్దలూరు ప్రాంతవాసుల్లో తీవ్ర అందోళనలో పడ్డారు. కానీ లాకర్‌లో దాచిన నగదును విడిచిపెట్టారు. లాకర్‌లో ఉన్న రూ.14 లక్షలు, 950 గ్రాముల బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుల కోసం గాలిస్తున్నారు.

## పోరాటాలతో పాటు సామాజిక సేవాలు చేస్తాం- సిపిఐ



**ఎమ్మిగనూరు క్రైం. డిసెంబర్26 ప్రభాతవార్త:** సిపిఐ పార్టీ ప్రజా పోరాటాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు ముందుంటారని సీనియర్ డాక్టర్ మాలకోండయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్యలు తెలిపారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ 98వ ఆవిఆర్బ దినోత్స ం సందర్బంగా రాక్తదాన కార్యక్రమం చేయడం ఎంతో మంచి విషయమని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాదాతలు కావలన్నారు. ముని సిపల్ కార్యలయం సమీపంలో ఈకార్య క్రమానికి పెద్ద ఎత్తున్న యువకులు, విద్యార్థులు పాల్గోని రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ హేమంత్ కుమార్, డాక్టర్ మల్లికార్జున, కార్తీక్, మునిసిపల్ చైర్మన్ రఘు, సిపిఐ నాయకులు పంపన్నగౌడ్, పట్టణ కార్యదర్శి రంగన్న, సత్యన్న, బాలరాజు, సమీవుల్లా, రాజీవ్, విజయేంద్ర, రంగస్వామి, కృష్ణ, బాబా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న పాల్గోన్నారు.

## జగన్ ప్రభుత్వంకు చమరగీతం పాడుదాం

**గోనెగండ్ల డిశంబరు 26 ప్రభాతవార్త :** రైతు వ్యతిరేఖ ప్రభుత్వంగా మారిన జగన్ ప్రభుత్వ్కంఉ ఇక చమరగీతం పాగాల్సిన సమయం దగ్గర పడిందని ఒంటెడుదిన్నె టీడీపీ నాయకుడు రమేష్‌ఆచారి,శివన్న అన్నారు.సోమవారం మండల పరిధిలోని ఒంటెడుదిన్నె గ్రామంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అన్న కార్యక్రమాన్ని వారు నిర్వహించారు.గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఆనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన అస్థవ్యస్థంగా మారిందన్నారు.రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని అన్నారు.ప్రజా సమస్య లను ప్రశ్నింస్తే వారి పై కేసులు పెడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.ఈ నాలుగేళ్లలో విద్యుత్,పెట్రోల్,డిజిల్, ఇసుక ధరలు విపరీతంగా పెంచారని అన్నారు.వైసిపి తన స్వంత ప్రయోజనాల కోసమే ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతుందన్నారని అన్నారు.అనంతరం గ్రామంలో ఇదేమి ఖర్మ కార్యక్రమానికి సంబందించిన కరపత్రాలను గ్రామస్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగప్ప,ఈడిగ రంగస్వామి,పెద్దయ్య,ముని,టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోరాహోరీగా సాగిన పాలబండ వృషభాల పోటీలు

**- పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు మేయర్ బి.వై.రామయ్య**



**ఓర్వకల్, డిశంబర్26, ప్రభాతవార్త ;** మండల పరిధిలోని పూడిచెర్ల గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా ఏబీయం చర్చి సంఘం ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల పాలబండ వృషరాజుల పోటీలను సోమవారం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు మేయర్ బి.వై.రామయ్య చేతులమీదుగా ప్రారంభించారు. ఈ పోటీల్లో వృషభాలు హోరాహోరాగా పాల్గొన్నాయి. ఈ పోటీల్లో మొదట స్థానంలో కురువ కర్రెప్ప(గోర్లఖాన్‌దొడ్డి గట్టు మండలం, గద్వాల జిల్లా) వృషభాలు 5700 చదరపు అడుగులు లాగి రూ.40 వేలు బహుమతిని అందుకున్నాయి. అలాగే 5384 చద రపు అడుగులు లాగి రెండోస్థానంలో నిలిచి డా.ప్రభాకర్‌రెడ్డి వృషభాలు(రోళ్లపాడు నంద్యాల జిల్లా) రూ.30 వేలు బహుమతిని అందుకోగా, అలాగే 5206 చదరపు అడుగులు లాగి మూడో స్థానంలో రాచమల్లు సుధీర్‌కుమార్‌రెడ్డి (పాలూరు గ్రామం, కడప జిల్లా) నిలిచి రూ.20 వేలు బహుమతిని అందుకున్నారు. అదేవిధంగా 5110 చదరపు అడుగులు లాగి నాలుగో స్థానంలో రామచంద్రారెడ్డి (రాయవరం గ్రామం లింగాల మండలం నగర్‌కర్నూలు జిల్లా) నిలిచి రూ. 10 వేలు అందుకోగా,5043 చదరపు అడుగులు లాగి ఐదో స్థానంలో బీరంబుల్స్ బీరం సుబ్రహ్మణ్యేశ్వర్‌రెడ్డి వృషభాలు (ఎస్.కొత్తూరు గ్రామం నంద్యాల జిల్లా) నిలిచి రూ.5 వేలు అందుకోగా, 4956 చదరపు అడుగులు లాగి ఐదో స్థానంలో అందే రాజు వృషభాలు (దుద్యూరు గ్రామం కడప జిల్లా) నిలిచి రూ.3 వేలు నగదు బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు మేయర్ బి.వై.రామయ్య మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని పాలబండ వృషభాల పోటీలను నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. వృషభాల యజమానులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్‌లు, గ్రామస్తులు దీనకర్‌బాబు, కె.మణికుమార్, కె.విజయ్‌కుమార్, బి.ప్రతాప్, కె.సుబ్బయ్య కుమారుడు రాజు, బి.సులేమాన్, కె.జీవరత్నం, కర్రెమ్మ కుమారుడు కె.రాజు పాల్గొన్నారు.

## జిల్లాలో నూతన సమగ్రశిక్ష కార్యాలయం ఏర్పాటు

**-43 మంది సిబ ్బందికి గాను 17 మంది విధుల్లో**

**నంద్యాల విద్య, డిసెంబరు 26, ప్రభాతవార్త:** జిల్లా ఏర్పాటు అయిన తరువాత ఎన్నాకెళ్కాకో నంద్యాల్లో నూతన సమగ్ర శిక్ష కారా ్యలయాన్ని సోమవారం మున్సిపల్ హైస్కూల్ అవరణలోని వృత్తి విద్యాకేంద్రంలో జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా పథక సమన్వయ కర్త ఎం అనురాధ కార్యాలయాన్ని ప్రారంభించారు. నంద్యాల జిల్లాకు 43 మంది సిబ్బందిని కేటాయించగా కేవలం 17 మంది మాత్రమే విధుల్లో చేరారు. మిగిలిన పోస్టులన్ని ఖాళీగానే ఉన్నాయి. ప్లానింగ్ కో-అర్డినేటర్‌గా మనోహర్‌రెడ్డి, ప్రత్యామా ్నయ పాఠశాలల అధికారిగా రఘురామిరెడ్డి, అసిసె ్టంటెంట్ మానిటరింగ్ అధికారిగా లలితకుమారి, ఫైనాన్స్ అకౌంట్స్ అధికారిగా ఓబయ్య, అసిస్టెంటు ప్లానింగ్ అధికారిగా ముని రాంమోహన్, అసిస్టెంటు గర్ల్‌చైల్డ్ డెవలప్‌మెంటు అధికారిగా సువర్చల, ఐఇడి అధికారిగా శ్రీనివాసులు, ఎఎస్ఓగా దస్తగిరిరెడ్డి, డిఇఇగా ఈశ్వరయ్యలు బాధ్యతలు చేపట్టారు. గతంలో వీరంత కర్నూలు సర్వశిక్ష అభియాన్‌లో పనిచేశారు. ప్రస్తుతం నంద్యాల సర్వశిక్షఅభియాన్ కార్యాలయం ఏర్పాటు కావడంతో వీరందరు నంద్యాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీరందరికి అఫీసు కారా ్యలయంగా వృత్తివిద్యా కేంద్రభవనంలో ఏర్పాటు చేశారు. నాడు నేడు పనులు, జగనన్న విద్యాకానుక, కెజిబివి పాఠశాలల పర్యవేక్షణ, భవిత కేంద్రాలు, సీజినల్ హాస్టళ్లు, ప్రణాళికలు, భవనాల నిర్మాణాలు వంటి కార్య క్రమాలకు ఈ కార్యాలయమే కేంద్రంగా పనిచేస్తుందని డిఇఓ అనురాధ తెలిపారు.పాఠశాలలకు సంబంధించిన అంశాలను ఈకార్యాలయం పర్యవేక్షిస్తుందని ఆమె పేర్కొన్నారు.

## ఉమ్మడి పౌరసత్వ బిల్లును ఉపసంహరించుకోవాలి

**నంద్యాల విద్య, డిసెంబరు 26, ప్రభాతవార్త:** రాజ్యసభలో ఉమ్మడి పౌరసత్వ బిల్లునుప్రవేశపెట్టారు. అన్ని పార్టీలు వ్యతిరేకించినా అమోదం పొందింది. కనీసం పార్ల మెంటులోనైనా ఈ బిల్లును వ్యతిరేకించాలని టిడిపి, వైసీపీ పార్టీలనుకోరుతూ ఐక్యవేదిక తీర్మాణం చేసింది. సోమవారం నంద్యాల ఉమ్మడి పౌరసత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య లౌకిక ఐక్యవేదికను ఏర్పాటు చేశారు. కన్వీనర్ అబులైజు, కో-కన్వీనరు మస్తాన్‌ఖాన్‌ను ఎన్నుకున్నారు. పార్టీలతో నిమిత్తం లేకుండాన ఉమ్మడి పౌరసత్వ బిల్లును బిజెపి ప్రభుత్వం ఉపసంహరించుకునే వరకు పోరాడాలని వారు పిలునిచ్చారు. ఈనెల 28వ తేదిన ఈపౌరసత్వ బిల్లుకు వ్యతిరేకంగా నంద్యాల తహశీల్దార్ కారా ్యలయం ఎదురుగా నిరసన వ్యక్తం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మస్తాన్‌వలి, అబ్దుల్ సమ్మద్, రఫీ, సలాం, మౌలాన, బాబాఫకృద్దిన్ తదితరులు హాజరయ్యారు.

## 28న విద్యార్థులకు ల్యాప్‌ట్యాబ్‌ల పంపిణీ..



**బేతంచెర్ల,డిసెంబర్26,ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన బైజ్యూస్ స్టడీ మెటీరియల్‌తో కూడిన ల్యాప్‌ట్యాబ్‌లను రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చేతుల మీదుగా ఈనెల 28వ తేదీన పంపిణీ చేయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సోమశేఖర్ సోమవారం తెలిపారు.పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(జెడ్‌పిహెచ్ ఉన్నతపాఠశాల)లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ల్యాప్‌ట్యాబ్‌లను పంపిణీ చేయనున్నట్లు ఎంఈవో తెలిపారు.అలాగే అదే రోజున పట్టణంలోని బయటిపేట నాగులకట్ట నుండి అయ్యలచెరువు సమీపంలోని మడల్ వరకు రూ.2.30కోట్ల నిధులతో 2.7కిలోమీటర్ల దూరం వరకే రోడ్డుకు భూమిపూజ,ఎన్నికల సమయంలో వాల్మీకులకు ఇచ్చిన హామీలో భాగంగా రూ.2కోట్లతో హెచ్ కొట్టాల వద్ద వాల్మీకి భవన నిర్మాణానికి భూమిపూజ ఆర్థికశాఖ మంత్రి చేయనున్నట్లు ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ సీతారామచంద్రుడు,వైకాపా నాయకులు ముర్కుజావలి,బుగ్గన చంద్రారెడ్డిలు తెలిపారు.

## శ్రీశైలం మల్లన్నకు సోమవారపు సేవలు

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్26,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో సా ్వమిఅమ్మవార్ల ఉత్స వమూర్తులకు సహస్ర దీపార్చన జరిపారు.ముందుగా ఉత్స వరులకు ప్రత్యేక అర్చనలు,హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్స వ సేవ జరిపారు.మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్దంగా దీపార్చన, వెండిరథసేవలు నిర్వహించడం ఆనవాయితి.ఈ కార్యక్రమంలో దేవస్థాన ఆలయ ఈఓ ఎస్.లవన్న,అదికారులు, అర్చకస్వాములు,వేద,ఆగమ పండింతులు పాల్గోనా ్నరు.

## అధార్ మోబైల్ క్యాంపులు ఏర్పాటు

**- ఈనెల 27,28,29, 30 తేదిల్లో పట్టణంలో పర్యటన**



**నంద్యాల, డిసెంబరు 26, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో ప్రతినెల చివరి వారం అధార్ మొబైల్ కా ్యంపులు నిర్వహించాలని గ్రామ వార్డు సచివాలయాల డైరెక్టరు ఇచ్చిన అదేశాల మేరకు పట్టణంలో ఈనెల 27 నుంచి 30వ తేది వరకు మొబైల్ అధార్‌క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనరు చింతా రవిచంద్రారెడ్డి తెలిపారు. ఈ అధార్‌కా ్యంపు నందు 6 రకాల అదార్ సర్వీసులు అందించబడ తాయి. అధార్ కొత్త ఎన్‌రోల్‌మెంటు, అప్‌డేషన్, బయోమెట్రిక్ అప్‌డేషన్, అధార్ ప్రింటింగ్, 5 సంవత ్సరాలు, 15 సంవత ్సరాలు దాటిన పిల్లల యొక్క అధార్ అప్‌డేషన్ ఈ సర్వీసులో అందించబడ తాయి. స్పెషల్‌క్యాంపు సంబంధించి అందరు వార్డు సచివాలయ సిబ్బంది అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీ, ఎడ్యూకేషన్ సెక్రెటరీ, వేల్ఫేర్ సెక్రెటరీ, మహిళా పోలీస్, రెవిన్యూ సెక్రెటరీ, వార్డు వాలంటరీ, వార్డు కౌని ్సలరు ప్రజలందరికి అధార్ సేవలు ఉపయోగించుకోవాలని తెలియపరచాలన్నారు. వార్డులో ఉన్నటువంటి స్కూల్ హెచ్‌ఎంలకు ఈ విషయాని తెలియజేసి విద్యార్థుల అధార్ సేవలు ఉపయో గించుకునేలా చూడాలన్నారు. 27వ తేదిన బాల్కొండహాల్‌సచివాలయంలో పొట్టి శ్రీరాములు, మున్సిపల్ హైస్కూక్, నూనెపల్లె మున్సిపల్ హైస్కూల్, 28న బాల్కొండహాల్ సచివాలయం విశ్వనగర్ సచివాలయం, జెవిఆర్‌ఆర్ హైస్కూల్ వెంకటాచలం కాలనీ సచివాలయం, 29వ తేదిన గుడిపాటి గడ్డ సచివాలయం, దేవనగర్-2 సచివాలయం, ఠాగూర్ మున్సిపల్‌స్కూల్, 30వ తేది గుడిపాటిగడ్డ సచివాలయం, నూనెపల్లె హరిజనవాడ-2 సచివాలయం, మున్సిపల్ ప్రైమరీ స్కూల్ దేవనగర్‌లో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవాల సంస్థల సభ్యులు, మెప్మా అర్పీలకు తెలియజేయాలని, ప్రజలందరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి



**గోనెగండ్ల డిశంబరు 26 ప్రభాతవార్త :** నిరుద్యోగులు,యువకులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్కిల్‌హబ్ ద్వార శిక్షణ పొంది ఉపాధి పొందాలని జిల్లా నైపుణ్యభివృద్ధి సంస్థ కో ఆర్డినేటర్ శ్రీనివాసులు అన్నారు.సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంపీడీవో సమావేశం భవనం నందు నిరుద్యోగులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలో స్కిల్‌హబ్‌ను ఏర్పాటు చేసింది.నిరుద్యోగులు ఈ స్కిల్‌హబ్ ద్వారా నైపుణ్యశిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించబడుతుందని వారన్నరు.నిరుద్యోగ యువతి యువకులు ఆసక్తి ఉన్నకోర్సులలో మూడు నెలల నుంచి నాలుగు నెలల పాటు నైపున్యశిక్షణ పొంది వారు నేర్చుకున్న శిక్షణకు అనుగుణంగా పరిశ్రమలలో ఉపాధి కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.నిరుద్యోగులు స్వయం కృషితో ముందుకురావాలన ప్రభుత్వం ఇచ్చే సబ్సీడీ పథకాలను ఉపయోగించుకోని వ్యాపారాలు ఇతరత్ర పనులు చేసుకొని ఎదగాలన్నారు.ప్రస్తుతం నిరుద్యోగుల కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అమలు చేస్తుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం



**బనగానవల్లె,డిసెంబర్26,ప్రభాతవార్త:** సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బనగానపల్లె పట్టణంలోని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సమీపంలో, కోవెలకుంట్ల బస్టాండ్ ఆవరణంలో సీపీఐ జెండాలను సోమవారం ఎగురవేశారు.సీపీఐ మండల సహాయ కార్యదర్శి శివబాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా సమాఖ్య నాయకురాలు రామసుబ్బమ్మ హాజరై సీపీఐ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల సమస్యల పై ప్రభుత్వాలతో సీపీఐ పోరాడుతుందని అలాగే పేదలకు సీపీఐ పార్టీ పేదలకు అండగా ఉంటుందన్నారు.అదే విధంగా భారత కమ్యూనిస్ట్ పార్టీ సీపీఐ 97 వసంతాలు పూర్తి చేసుకుని 98వ వసంతంలోకి అడుగుపెడుతుండడంతో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు కాలింగిరి రాముడు,బనగానపల్లె సీపీఐ నాయకులు ఖాదర్,లక్ష్మిమద్దిలేటి,హోటల్ రాముడు,సుబ్బయ్య,పూజారి చిన్నహనుమంతు,ఏఐటీయుసీ అధ్యక్షులు కుళాయిస్వామి,ఆటో యూనియన్ నాయకులు కె.గోపాల్ యాదవ్,రసూల్, శ్రీరామ్, ఇంతియాజ్,హుసన్న,గణేష్,గౌస్‌మొహిద్దీన్,మద్దిలేటి,భాస్కర్,వెంకటేశ్వర్లు,సునీల్ పాల్గొన్నారు.

## ఘనంగా కెఇ శ్యాంబాబు జన్మదిన వేడుకలు



**వెల్దుర్తి,డిసెంబర్26,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో సోమవారం పత్తికొండ నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు జన్మదిన వేడుకలు తెదేపా నాయకులు,కార్యకర్తలు ఘనంగా జరుపుకు న్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో మండల తెదేపా ఆధ్యక్షులు టి.ఇ.బలరాం గౌడ్ అధ్యక్షతన కెఇ శ్యాంబాబు పుట్టిన రోజు కేక్‌ను జిల్లా తెదేపా నాయకులు బొమ్మనశివశంకర్‌రెడ్డి చేతుల మీదుగా కట్ చేసి పంచి పెట్టారు.శ్యాంబాబు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ రేణుకా ఎల్లమ్మను వేడుకున్నట్లు శివశంకర్‌రెడ్డి అన్నారు.అదేవిధంగా మండలంలోని రామళ్లకోట గ్రామంలో గ్రామ తెదేపా నాయకులు రామక్రిష్ణఆచారి ఆధ్వర్యంలో కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.ఈ కార్య క్రమంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,నాయకులు బొమ్మనరాజశేఖర్‌రెడ్డి, గుంటుపల్లి ఈదులవెంకటరాముడు,మాజీ సర్పంచ్ జయరాముడు,మెకానిక్ నారాయణగౌడ్,బిసి సాధికారిక రాష్ట్ర కన్వీనర్, బోగోలు సర్పంచ్ అమర్‌నాథ్‌గౌడ్,చిన్నగోపాల్‌గౌడ్, మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, సూదేపల్లిమోహన్‌రెడ్డి,మాజీ జడ్పీటిసి ఐజయ్య, మల్లెపల్లి మురళిరెడ్డి,ఆనంద్,రాఘవేంద్ర,రామళ్లకోట తెదేపా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన భద్రత నడుమ
# రాష్ట్రపతి శ్రీశైలం పర్యటన

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్26, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను బారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ సోమవారంనాడు శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. ఈ నేఫధ్యాంలోనే రాష్ట్రపతి పర్యటన సందర్బంగా నంద్యాల జిల్లా ఎస్పి రఘువీర్‌రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 1200 మంది పోలిసులతో కట్టుదిట్టమైన భద్రత నడుమ రాష్ట్రపతి పర్యటన కోనసాగింది. ఈక్రమంలోనే మూడు రోజుల ముందుగానే పోలిసులు శ్రీశైలంకు చేరుకోని రాష్ట్రపతి పర్యటించే హెలిప్యాడ్, ఆలయం, అబివృద్దిపనుల ప్రారంబోత్సవం, శివాజీ సూక్పర్తి కేంద్రం, సున్నిపెంట నుండి శ్రీశైలం రోడ్డుమార్గంను తదితర ప్రాంతాలన్నింటిని క్షుణంగా పరిశిలించారు. భధ్రత కారణాల రిత్యా ఎక్కడ కూడా ఇక్కట్లు లేకుండా శ్రీశైలం అంతా పోలిసుల వలయంలో ఉండిపోయింది. ముందుగానే రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లలో బాగంగా రోడ్డు మార్గలన్నింటిని ట్రాపిక్ అంక్షలు పోలిసులు విధించారు. ఈక్రమంలోనే హైదరబాద్ నుండి శ్రీశైలంకు వచ్చేరోడ్డు మార్గం లింగాలగట్టు వద్ద, దోర్నాల వైపు నుండి శ్రీశైలంకు వచ్చే రోడ్డ మార్గం శిఖరేశ్వరం వద్ద 11.10 గంటలకు వాహనాల రాకపోకలను పోలిసులు పూర్తిగా నిలిపివేశారు. రాష్ట్రపతి శ్రీశైలంకు చేరుకున్న తరువాత మధ్యాహ్నం 1.10 గంటలకు లింగాలగట్టు, శిఖరం వద్ద నిలిపివేసిన వాహనాలకు అనుమతి ఇచ్చారు. శ్రీశైలం చేరుకున్న వాహనాలన్నింటిని రింగురోడ్డు ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసారు. తదుపరి గంట తరువాత మరల వాహనాల రాకపోకలను నిలిపివేశారు. 3 గంటల మెదలుకోని 4.30 గంటల వరకు వాహానాలను ఎక్కడిక్కడే నిలిపివేశారు. రాష్ట్రపతి పర్యటన ముగిసి తిరుగు ప్రయాణం అయ్యేవరకు కట్టుదిట్టంగా భద్రతను పోలిసులు పాటించారు. ఈ క్రమంలోనే రోడ్డ మార్గంలో నిలిపివేసిన వాహనాలతో ప్రయాణికులు ఇబ్బందు లకు గురి అయ్యేరు. అదే విధంగా శ్రీశైలంక్షేత్రంలో పూర్తిగా దుఖాణాలను, హోటల్స్‌ను మూసివేసి భక్తులను ఎక్కడివారిని అక్కడే నిలిపివేయడంతో నానా ఇబ్బందులకు గురిఅయ్యారు. రాష్ట్రపతి పర్యటించిన పురవీధులన్ని నిర్మాణుషంగా మారాయి. కార్యక్రమాలు ముగిసిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ, తెలంగాణా రాష్ట్ర గవర్నర్ తమిల్‌సై సౌందరరాజన్‌లు సున్నిపెంట హెలిప్యాడ్‌కు 4.00 గంటలకు చేరుకున్నారు. అక్కడ తిరుగు ప్రయాణంలో హెలిప్యాడ్ వద్ద బారత పర్యాటక అబివృద్ది, సంస్కృతిశాఖ మంత్రి కిషన్‌రెడ్డి, ఏపి ఉపముఖ్య మంత్రి, దేవదాయశాఖ మంత్రి కోట్టు సత్యానారయణ, ఆర్దిక, ప్రణాళిక, శాసన సభ వ్యవహారాలశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, నంద్యాల ఏంపి పోచా బ్రహ్మానందరెడ్డి, స్థానిక ఏమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి, జిల్లా కలేక్టర్ మునజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పి రఘువీర్‌రెడ్డి తదితరులు విడ్కోలు పలికారు.

## ఘనంగా సిపిఐ జెండావిష్కరణ

**హొళగుంద, డిసెంబరు 26, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో సోమవారం స్థానిక బస్టాండ్‌లో సిపిఐ జెండాను సిపిఐ మండల కార్యదర్శి కాలింగ ఎగురవేశారు. ఈ సందర్బంగా సిపిఐ మండల కార్యదర్శి కాలింగ మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఏర్పడి దాదాపుగా 98సం॥లు అయిన సందర్బంగా జెండాను ఆవిష్కరించడం జరిగిందన్నారు. కంపెనీ(యజమానులు) పెట్టుబడి దారులు కార్మికులను యంత్రాలతో సమానంగా చూస్తున్న రోజుల్లో ఎర్రజెండా నాయకత్వంలో శ్రమకు తగిన వేతనం కావాలని అమెరికా పారిశ్రామిక వీధుల్లో పోరాడి కార్మికులు సాధించిన మొదటి విజయమన్నారు. ఇది ప్రపంచానికి స్పూర్తి దినం అని కార్మికుడి గుర్తింపు హక్కులను సాధించిన దినమన్నారు. నాటి నుంచి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న నినాదం సమాజంలో విస్తృతమైందన్నారు. కార్మిక, శ్రామిక లోకాన్ని కదిలించి పోరుబాట పట్టించిందన్నారు. పెట్టుబడి శ్రమదోపిడీకి మద్దతు పలికే పాలకులపై ప్రపంచ కార్మికులు ఎర్రజెండాలు ఎత్తి యుద్దం ప్రకటించారన్నారు. అనేక దేశాల్లో దోపిడీ పాలకులపై కార్మికవర్గ నాయకత్వంలో విప్ల విజయాల పరంపర కొనసాగి శ్రామిక, కార్మికవర్గ ప్రభుత్వాలు ఏర్పడ్డాయన్నారు. అనేక దేశాల్లో పాలకులు కార్మిక చట్టాలను రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి సలాంసాబ్, రైతు సంఘం కార్యదర్శి మౌలాసాబ్, ఆటో యూనియన్ నాయకులు రంగన్న, కిష్టప్ప, సిద్దన్నగౌడ్, నూరుల్లా, బడేసాబ్, ఉలిగప్ప, బసలింగ, మస్తానీ, సి అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

## పేదప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**దేవనకొండ, డిసెంబరు 26, ప్రభాతవార్త :** పేదప్రజల సమస్యల పరిష్కారమే సిపిఐ లక్ష్యమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటిశెట్టి, మండల కార్యదర్శి నరసారావులు అన్నారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయం నందు సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను పట్టణ కార్యదర్శి నెట్టేకల్ అధ్యక్షతన నిర్వహించగా సిపిఐ సీనియర్ నాయకుడు పూజారి ప్రసాద్ సిపిఐ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం రాకమునుపు 1925లో ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో డిసెంబరు 26న ప్రారంభమైన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనేక కుట్ర కేసులు ఎదుర్కొని, లక్షలాది మంది ప్రాణత్యాగాలతో, ఎన్నో వీరోచిత పోరాటాలు చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన ఘనత సిపిఐదేనని సిపిఐ 97వసంతాలు పూర్తి చేసుకుని 98వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్బంగా కూడు, గూడు లేనటువంటి నిరుపేద ప్రజలకు అండగా ఎర్రజెండా ముందుంటుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4వేల మంది ప్రాణాలు ఇచ్చి లక్షలాది ఎకరాలను పేదప్రజలకు పంపిణీ చేసిన చరిత్ర సిపిఐ పార్టీకి తప్ప ఏ ఇతర పార్టీలకు లేదని కొనియాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉన్నత వర్గాలకు ఊడిగం చేయడం మనుకుని పేదప్రజలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వాల పాలన కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వి రాజశేఖర్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి భాస్కర్, జిల్లా నాయకులు మనోజ్, సిపిఐ మండల నాయకులు బాలాజీ, బజారి, నర్సోజి, అశ్వత్థామ, అబ్బాస్, రామన్న, భాష, రామాంజి, వెంకట్రాముడు, సుభాన్, శివలింగ, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


## ఏబివిపి రాష్ట్రవర్కింగ్ కమిటి మెంబర్లుగా వెలుగోడు మండల వాసుల ఎన్నిక

**వెలుగోడు, డిసెంబరు26, ప్రభాతవార్త :** భారతీయ విద్యార్థి పరిషత్తు నూతన రాష్ట్రవర్కింగ్ కమిటి మెంబర్లుగా వెలుగోడు మండలవాసులు ఎన్నికయ్యారు. కర్నూలు నగరంలో ఏబివిపి రాష్ట్రమహాసభలు కర్నూలు నగరంలో జరిగాయి. సమావేశంలో వెలుగోడు మండలం బోయరేవుల గ్రామానికి చెందిన వీరబ్రహ్మం, వెలుగోడు చెందిన నరసింహులు రాష్ట్రవర్కింగ్ కమిటి మెంబర్లుగా ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

## ఈరన్నస్వామివారి ఆలయంలో ఘనంగా వారపు పూజలు

**కౌతాళం, డిశంబర్26, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి వారి ఆలయంలో సోమవారం వారపు పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునుంచే స్వామివారికి జలాభిషేకం, కుంకుమార్చన, మహామంగళహారతి, పంచామృతాభిషేకం తదితర విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో క్యూలైన్లు కిక్కిరిశాయి. భక్తులు పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## నేత్రదానం చేసిన రామలక్ష్మమ్మ



**బేతంచెర్ల, డిసెంబర్26, ప్రభాత వార్త:** పట్టణంలోని శేషారెడ్డి నగర్‌కు చెందిన రామగోవిందరెడ్డి భార్య రామలక్ష్మమ్మ(57) నేత్రాల ను కుటుంబ సభ్యులు సోమవారం దానం చేశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ రామలక్ష్మమ్మ మరణించింది. దీంతో కుమారుడు నాగేశ్వరరెడ్డి, కుమార్తె నాగసుష్మితలు తల్లి నేత్రాలను దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. సమాచారం అందుకున్న లైఫ్ యువనేత్ర సభ్యులు కర్నూలు గవర్నమెంట్ ఆసుపత్రి టెక్నిషియన్ ప్రదీప్‌కు సమాచారం ఇవ్వడంతో రామలక్ష్మమ్మ నుండి నేత్రాలను సేకరించడం జరిగింది. నేత్రదానానికి ముందుకు వచ్చిన రామలక్ష్మమ్మ కుటుంబ సభ్యులను లైఫ్ యువనేత్ర సభ్యులతోపాటు ఇరుగుపొరుగు వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, షేక్షావలి, అక్బర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలపై నిర్లక్ష్యం చేయొద్దు..! : సబ్ కలెక్టర్



ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ అభిషేక్ కుమార్

**ఆదోని రూరల్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** స్పందన అర్జీలను ఏ అధికారి కూడా నిర్లక్ష్యం చేయొద్దని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ మాట్లాడుతూ స్పందనలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి కూడా నిర్లక్ష్యం చేయకుడ ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులను సంతృప్తి పరిచేలా చూడాలన్నారు. మండలంలోని ఆయా శాఖలకు అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ వారంలోపు పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్‌ఎస్ఎల్‌లోకి వెళ్లకుండ చూడాలన్నారు. అనంతరం ఆయా మండలాల నుండి ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు. హెచ్ మురవనికి చెందిన రుక్మిణమ్మ 1.40ఎకరాల భూమి ఆన్‌లైన్ నందు నమోదు కాలేదని దయతో విచారణ జరిపి మిగిలిన భూమిని ఆన్‌లైన్ నందు నమోదు చేయాలని అర్జీ సమర్పించుకున్నారు. పెద్దతుంబళం గ్రామానికి చెందిన ఎరుకలి వెంకోబా పెన్షన్ కొరకు అర్జీ అందచేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి గోవింద్ సింగ్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీరామ్‌మోహన్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ వేణుసూర్య, వ్యవసాయ శాఖ ఏడి పాపిరెడ్డి, డిప్యూటీ తహాశీల్దార్ రమాదేవి, ఎస్ డబ్ల్యూఓ సుధాకర్, ఆర్ఐ జయరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమపథకాల రథసారధి జగనన్న - ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



గడపగడపకు మన ప్రభుత్వంలో పత్తికొండ ఎమ్మెల్యేతోనాయకులు

**వెల్దుర్తి, డిసెంబర్26, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సంక్షేమపథకాల రథసారధిగా జగనన్న అని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆమె రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, మండల వైకాపా నాయకులతో కలిసి హాజరయ్యారు. ఎమ్మెల్యే గ్రామంలోకి రాగానే గ్రామసర్పంచ్ యల్లరాముడు, వైఎస్ ఎంపిపి రంగడు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పూలు మేళ తాళాలతో స్వాగతం పలికారు. ఆమె గడపగడపకు తిరుగుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి (జగనన్న)నవరత్నాల పేరుతో నిరుపేదలకు అందిస్తున్న సంక్షేమపథకాల గురించి వివరించారు. గ్రామంలోని కొందరు తమకు కొళాయిలు, రోడ్లు కావాలని కోరగా ఆమె స్పందిస్తూ అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

**-రూ. 21.80లక్షల రుపాయలతో నిర్మించిన ఆర్‌బికె కేంద్రం ప్రారంభం:-** గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల సమీపంలో రూ. 21.80లక్షల రుపాయలతో నిర్మించిన ఆర్‌బికె కేంద్రాన్ని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి, రాష్ట్ర వైకాపా కార్యదర్శి, సర్పంచ్, వైఎస్ ఎంపిపి, అధికారులు, వైకాపా నాయకులతో కలిసి ప్రారంభించారు. రైతుల మేలు కోరుతూ జగనన్న ఈ ఆర్‌బికెలను ఆయా గ్రామాల్లోనే ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.

**-బ్లాక్ స్కూల్ లెవల్ కబడ్డీ పోటీల విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు ప్రధానం :** భారత క్రీడామంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు బ్లాక్‌లెవల్ కబడ్డీ పోటీలను గోవర్ధనగిరి గ్రామంలో గల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో డి.హుసేనాపురం మొదటిబహుమతి, గోవర్ధనగిరి రెండోబహుమతిని సాధించారు. వీరికి ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు, క్రీడల్లో తగు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాసరావవు, గోవర్ధనగిరి గ్రామసర్పంచ్ యల్లరాముడు, వైఎస్ ఎంపిపి రంగడు, పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి, వెంకటనాయుడు, గుంటుపల్లి మహేంద్రరెడ్డి, వైకాపా నాయకులు రంగారెడ్డి, జయరాముడు, రంగన్న, గుడిపాటి గోపాల్, మాజీ ఎంపిటిసి గోపాల్, కేశవ, శేఖర్, గోరంట్ల, చెర్లకొత్తూరు సీతారామయ్య, శేఖర్ చౌదరి, సంజీవరెడ్డి, ఏఓ అక్బర్‌బాషా, పిఆర్ ఏఇ సురేంద్రరెడ్డి, ఆర్‌డబ్ల్యూయస్ ఏఇ మునెయ్య, ఏపిఓ రాజునాయక్, విద్యుత్ ఏఇ రాఘవేంద్రప్రసాద్, సచివాలయం కార్యదర్శులు రాజేశ్వరరావు, నరేష్, విఆర్వో ఉమ్మన్న, వైకెపి సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంటనమోదు తప్పనిసరి



**మహానంది, డిసెంబరు 26, ప్రభాతవార్త:** రబీసీజన్‌లో పంట సాగుచేస్తున్న రైతులు తప్పనిసరిగా పంట నమోదుచేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. మసీదుపురం గ్రామంలో పంటనమోదు కార్యక్రమాన్నిచేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరైతు పంట నమోదుచేయించుకోవాలని తెలిపారు. పంట నమోదు చేయించుకోవడం వల్ల పంట ఉత్పత్తులు అమ్ముకోవడానికి, ప్రకృతివల్ల పంటనష్టం జరిగినప్పుడు ప్రభుత్వం నుంచి ఆర్థికసహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో విఆర్ఓ సంజీవరెడ్డి, గ్రామ వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రామరైతులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల వల్ల మానసిక స్థైర్యం పెంపొందుతుంది



**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** కరాటే శిక్షణ వల్ల, క్రీడల వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఏకాగ్రత ఇనుమడిస్తాయని వారిలో శారీరక ధారుఢ్యం, మానసికస్థైర్యం పెంపొందుతాయని ఐఎంఎ రాష్ట్రశాఖ అధ్యక్షులు డా. గుర్రాల రవికృష్ణ పేర్కొన్నారు. సోమవారం వివేకానంద అడిటోరియంలో టోర్నమెంటు డైరెక్టరు బాలకృష్ణ నిర్వహణలో ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల కరాటే బెల్టు గ్రేడింగ్ నిర్వహించారు. విద్యార్థులు కరాటేలో శిక్షణ పొందడానికి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. సుధాకర్ మాట్లాడుతూ శిక్షణ పొంది బెల్టు గ్రేడింగ్‌పోటీల్లో ఉత్తీర్ణులైన బాలలు నిరంతరం సాధన చేసి తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకొని తదుపరి బెల్టులు సాధించాలని పేర్కొన్నారు. విద్యార్థులు సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు దోహదం చేస్తామని పేర్కొన్నారు. క్రీడల్లో 100 మంది క్రీడాకారులు పాల్గొనగా 32 మంది విద్యార్థులకు ఎల్లోబెల్టులు 11 మందికి బ్లూబెల్టులు, నలుగురికి అరెంజ్ బెల్టులు, నలుగురికి గ్రీన్ బెల్టులు, ఒకరికి రెడ్ బెల్టుకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో బాలకృష్ణ, లాల్ తరుణ్, నాగేంద్ర, విక్రం, యశ్వని, ఉదయ్ గుల్సాన, సమ్మిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌మోహన్‌రెడ్డికి పార్టి, ప్రభుత్వం రెండుకళ్లు : యంయల్‌ఎ



**కోవెలకుంట్ల, డిశంబరు 26, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ, అలాగే ప్రభుత్వం రెండు కళ్లలాంటివని యంయల్‌ఎ కాటసాని రామిరెడ్డి అన్నారు. సోమవారము స్థానిక ఫంక్షన్ హాలు నందు పార్టి మండల అధ్యక్షులు భీమిరెడ్డి ప్రతాపరెడ్డి అధ్యక్షన కార్యకర్తల సమావేశము నిర్వహించారు ఈసమావేశమునకు పార్టి పరిశీలకుడు అబ్దుల్‌ఖాన్, యంయల్‌ఎ కాటసాని. రామిరెడ్డి డాక్టరు రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మైనరు ఇరిగేషన్ చైర్మన్ కర్రగిరిజ పారిట అదికార ప్రతినిది కర్రహర్షవర్ధనరెడ్డి మాజీ మార్కెట్ యాడు చైర్మన్ నాగార్జునరెడ్డి యల్‌విసుదాకరరెడ్డి, దిల్కుభాష, పట్టణ ఉపసర్పంచు సూర్యానారాయణరెడ్డి, రైతు సంఘం నాయకులు రవీంద్రారెడ్డి, సౌదరదిన్నె సర్పంచు మదుసూదనరెడ్డి, దాదురామసుబ్బారెడ్డి అన్నిగ్రామాల వైసిపి కార్యకర్తలు వాలంటరీలు, పాల్గొన్నారు. వారిని ఉద్దేశించి కాటసానిమాట్లాడుతూ మన ముఖ్యమంత్రి ప్రభుత్వంతో పాటు పార్టి అధ్యక్షుడుగా పార్టిని కాపాడుకోవడము ముఖ్యమని చెప్పారు. అందుకే గృహసారథులను నియమించారని చెప్పారు. మన చేస్తున్న అబివృద్ధిని సంక్షేమ పలాలను చూసి ఓర్వ లేక తెలుగు దేశం నాయకులు అసత్యాలు వల్లిస్తున్నారని చెప్పారు. గతంలో 2019లో ఎన్నికల్లో ఒకసారి, మున్సుపల్ ఎన్నికల్లో, యంపిటిసి ఎన్నికల్లో, చివరకు పంచాయితీ ఎన్నికల్లో ప్రజలు బాదిన ఇంకా వారికి బుద్ధి రాలేదు. అందుకే చివరగా 2024లో బారీగా బాదడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని చెప్పారు. అలాగే కర్మ పట్టింది ప్రజలకు కాదు వారికి అ పార్టికి కర్మ పట్టిందని ఆరోపించారు. పనులు చేయకుండా గతంలోబిల్లుఉ పొందారు అలాంటి వారు తనకు సిగ్గు లేదని అనడము విడ్దూరమని చెప్పారు.

**నాడు నయవంచన-జిల్లా పరిషత్ చైర్మన్**

నాడు తెలుగు దేశ హాయాములో మ్యానిపాస్టో అంటు 600హామీలు ఇచ్చి వాటిని మాయం చేసి ప్రజలను నయ వంచన చేశారని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు.

## అంగన్‌వాడీ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి : ఎమ్మెల్యే సాయి

**- ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేత**



**ఆదోనిటౌన్, డిశంబర్26, ప్రభాతవార్త ;** అంగన్‌వాడీ సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ బాధ్యతగా పనిచేయాలని ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పనిచేసుతన్న ఐసీడీఎస్ అంగన్‌వాడీ వర్కర్స్‌కు పరీక్షలు నిర్వహించి అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లుగా పదోన్నతి పొందారు. ఇందులో భాగంగా సోమవారం ఆదోని నియోజకవర్గ పరిధిలో కూడా నలుగురు అంగన్‌వాడీ వర్కర్స్‌కు ప్రమోషన్ రావడంతో ఆ సెంటర్‌లో పనిచేస్తున్న ఆయాలకు పదోన్నతి నియామక పత్రాలను ఇవ్వడం జరిగింది. ఈరమ్మ విక్టోరియాపేట అంగన్‌వాడీ కేంద్రం, తారాబాయి ఎన్‌జీవో కాలనీ, ఎన్.భాగ్యలక్ష్మి చందాదర్గాలో, ఎస్.సుజాత శక్తిగుడి అంగన్‌వాడీ కేంద్రానికి పదోన్నతి పొందడం జరిగిందన్నారు. ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి చేతులమీదుగా టీచర్స్‌గా పదోన్నతి పొందిన వారికి నియామక పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. అ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా, రైతు, చిన్నారులు, ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది బాధ్యతగా పనిచేసి ప్రజల మెప్పు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారిణి ఎస్.ఎన్.ఉమామహేశ్వరి, శంకరాచార్య పాల్గొన్నారు.

## ఎన్ని పింఛన్లు, ఎన్ని రేషన్‌కార్డులు ఇచ్చారో ప్రజల్లోకి వచ్చి చెప్పాలి

**- ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి**



**బేతంచెర్ల, డిసెంబర్26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసీపీ పాలన మొదలైనప్పటి నుంచి ఎన్ని కొత్త పింఛన్లు, ఎన్ని కొత్త రేషన్‌కార్డులు ఇచ్చారో దమ్ముంటే వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజల్లోకి వచ్చి చెప్పాలని డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి సవాల్ విసిరారు. సోమవారం బేతంచెర్ల పట్టణంలోని 5వ వార్డు నందు స్థానిక నాయకుడు రామేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ యల్ల నాగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, మండల సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్, పట్టణ కమిటీ చైర్మన్ ఉన్నం సుధాకర్, నియోజకవర్గ సలహాదారు తిరుమలేష్ చౌదరిలతో కలిసి ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పాలన పట్ల ప్రజలు విసిగిపోయారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు ఇచ్చే పింఛన్లలో ఇంటి కొలతలు, విద్యుత్ బిల్లుల షరతులు పెట్టి కోత కోయడం దారుణమన్నారు. వచ్చే నెల రూ. 250ల పింఛన్ పెంచుతున్నామని చెప్పి ఉన్న లబ్దిదారులను ఏదో ఒక సాకు చూపి తొలగించడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని ఆయన అన్నారు. కుటుంబాల్లో వివాహమైన యువకులు కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే ఇప్పటి వరకు కొత్త రేషన్‌కార్డులు మంజూరుచేసిన దాఖలాలులేవని ఆయన అన్నారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజల్లోకి వచ్చి కొత్తగా మంజూరు చేసిన పింఛన్లు, రేషన్‌కార్డుల వివరాలను చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. అనంతరం ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి లేనిపోని షరతులతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను తీసివేస్తుందని ఇకనైనా ఈ ప్రభుత్వానికి బుద్ధిచెప్పి రాబోయే ఎన్నికల్లో టీడీపీకి పట్టం కట్టాలని మన్నె సుబ్బారెడ్డి కోరారు. ఆయనతోపాటు కౌన్సిలర్ రామాంజనేయులు, బీసీసెల్ పట్టణ అధ్యక్షులు లోకేష్ గౌడ్, రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి రవీంద్రనాయక్, డోన్ నియోజకవర్గ సలహా కమిటీ అధ్యక్షుడు మురళీకృష్ణ గౌడ్, వాణిజ్య విభాగం అధ్యక్షులు రేగటి భీమారెడ్డి, మాజీ ఎంపిటిసి జాకీరుల్లాబేగ్, ఆవుల రామకృష్ణ, ఫయాజ్, బీసీసెల్ పట్టణ అధ్యక్షులు రాముడు, రామ్మూర్తి, నంద్యాల మధు, అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకులకు తీవ్రగాయాలు

**నందికొట్కూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్యారడైజ్ పంక్షన్ హాలు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం మధ్యాహ్నం టీవిఎస్ మోపెడ్ వెళుతున్న ఇద్దరు యువకులు సరుకులతో వెళుతున్న ట్రాలీ ఆటోకు ఢీ కొట్టడంతో తీవ్రగాయాలకు గురి అయ్యారు. ఒక యువకునికి ముక్కు, చెవి నుండి రక్తం కారుతుండడం అ లాగే మరో యువకుని గాలు కావడంతో చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

## 'ట్యాంకుల నిర్మాణాలు వేగవంతం చేయాలి-ఎంపిడిఒ'



**కొలిమిగుండ్ల, డిసెంబరు 26, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న తాగునీటి ట్యాంకుల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపిడిఒ సుబ్బరాజు పెర్కొన్నారు. సోమవారం మండలంలోని నాగిశెట్టిపల్లె గ్రామంలో 40వేల లీటర్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణాన్ని మండల ఆర్‌డబ్లుయుఎస్ ఏఈ సుబ్రమణ్యం తో కలిసి ఎంపిడిఒ పరిశీలించారు. ఈ సందర్బంగా నిర్మాణా పనులపై గ్రామసర్పంచ్ ఈశ్వరయ్యను వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు ఎంపిడిఒ కార్యాలయంలో గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రేపు మంగళవారం నుండి 30వ తేదీ వరకు గ్రామాల్లో నిర్వహించే మొబైల్ ఆధార్ కేంద్రాల నిర్వహణపై ఎంపిడిఒ సుబ్బరాజు చర్చించారు.

## ఆమోసును హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**ఆస్పరి, డిసెంబరు 26, ప్రభాతవార్త :** గోనెగండ్ల మండలం అల్వాల గ్రామానికి చెందిన మాదిగ ఆమోసును హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు, సంజప్పలు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఎమ్మార్పీఎస్ నా యకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లా డుతూ మాదిగ ఆమోసు కులాంతర వివాహం చేసుకోవడం వల్లే కుల దురహంకార హత్యకు గురయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య చేయడమే కాకుండ మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పు అంటించడం హేయమైన చర్య అన్నారు. వారి కుటుంబానికి రూ. 50లక్షలు ఆర్థిక సహాయం, ఐదు ఎకరాల భూమి, ఒక ఉద్యోగం, పక్కా గృహం, పెన్షన్ ఇతర సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దయ్య, మనోజ్ తదితరులున్నారు.

## సిపిఐ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**మంత్రాలయం, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో సిపిఐ పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో ఉన్న సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాటాడుతూ పేదప్రజల సమస్యల పరిష్కారంలో సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ ముందే ఉంటుందని తెలిపారు. 1925వ సం. లో ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో డిసెంబర్ 26న ప్రారంభమైన సిపిఐ పార్టీ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అనేక కుట్రలు ఎదుర్కొని నిలబడిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4 వేలమంది ప్రాణాలు ఇచ్చి లక్షల ఎకరముల భూమిని నిరుపేదలకు పంచిన ఘనత సిపిఐ పార్టీకే దక్కిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక నిర్ణయాల పట్ల ఎప్పటికప్పుడు నిరసనలు చేస్తూ ప్రజల పక్షాన పోరాడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి లక్ష్మణ నాయక్, రైతు సంఘం నాయకులు గాబ్రియేలు, ప్రకాష్, దస్తగిరి, హనుమంతుఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యాక్షులు థామస్, మండల నాయకులు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పి.హెచ్.సి.ని సంధర్శించిన జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్

**బ్రాహ్మణకొట్కూరు(నందికొట్కూరు)డిసెంబర్ 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డిప్యూటి సివిల్ సర్జన్ ఆర్‌బిఎస్‌కె డాక్టర్. ప్రవీన్‌కుమార్ సోమవారం సంధర్శించారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూలును, 4వ అంగన్‌వాడీ కేంద్రాన్ని సంధర్శించారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులను ఆరోగ్య విషయాలు తెలుసుకొని వారిని పరీక్షించారు. చిన్నారులలో ఎవరికైన పుట్టుకతో వచ్చే పెదవులు చీలిక (గ్రహణంమొర్రి) వ్యాధులు ఉన్న ఎడల నంద్యాల డిఇఐసి కేంద్రానికి పంపించాలని అలాగే వారికి అర్థమయ్యే రీతిలో ఆరోగ్య సూత్రాలను పాడించాలని పలు సూచనలు, సలహాలను అంగన్వాడి కార్యకర్తలకు వివరించారు. కేంద్రంలో చిన్నారులకు ఇచ్చేందుకు వండిన మధ్యాహ్న భోజనాన్ని డాక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణకొట్కూరు పిహెచ్‌సి వైద్యాధికారి డా. జి.సుబ్రమణ్యం, సిహెచ్ఓ సుజాత, సూపర్‌వైజర్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సిపిఎస్ రద్దుకు ఉద్యమం ప్రారంభం

**-ఉపాధ్యాయ సంఘాల సమన్వయ రాష్ట్ర గౌరవాధ్యక్షులు**

**నంద్యాల విద్య. డిసెంబరు 26, ప్రభాతవార్త:** దేశంలోని పలు రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు అవుతున్నా ఆంధ్రప్రదేశ్‌లో రద్దు కాకపోవడం ఉద్యమం ప్రారంభమైనా పట్టించుకోకపోవడం బాధకరమని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన నంద్యాలలో పాలిటెక్నిక్ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకులతో చర్చించి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వని, సిపిఎస్ పథకానికి వ్యతిరేకంగా ఎన్ని ఉద్యమాలు జరిగినా అమలుకు నోచుకోకపోవడం విశేషమన్నారు. పాలిటెక్నికల్ కళాశాలలో బోధన సిబ్బందికి రావాల్సిన పిఆర్‌సి బకాయిలు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు లెటరర్ ఎంట్రి విభాగం కింద ఐఐటిలో ప్రవేశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కళాశాలల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను క్రమబద్దీకరించాలని డిమాండ్ చేశారు. కెజిబివి ఉపాధ్యాయులకు మినిమం టైంస్కేల్ అమలుచేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌జెయూపి రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్తూరి వీరబ్రహ్మం, రామనరసింహాయాదవ్, రామచంద్రారెడ్డి, శివయ్య, సుబ్బారెడ్డి, అన్నెం శ్రీనివాసరెడ్డి, కోటా ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు యాగంటి ఆలయ హుండీ లెక్కింపు

**బనగానపల్లె, డిసెంబర్26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్రముఖ శైవక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు నేడు(మంగళవారం) డిపార్ట్‌మెంటల్ అధికారుల సమక్షంలో నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ పాలక మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డిలు సోమవారం తెలిపారు.

## ఘనంగా సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బేతంచెర్ల, డిసెంబర్26, ప్రభాతవార్త:** పట్టణంలోని సీపీఐ కార్యాలయ ఆవరణంలో సీపీఐ మండల కార్యదర్శి యన్నా భార్గవ్, సహాయ కార్యదర్శులు తిరుమలేష్, దస్తగిరిల ఆధ్వర్యంలో సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటం కీలకపాత్ర పోషించిన సీపీఐ ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిందన్నారు. నాటి నుండి లక్షలాది మంది ప్రజలకు అండగా నిలబడి ప్రభుత్వాల పై పోరాటాలు జరిపిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు అదానీ, అంబానీలకు రాయితీలు కల్పించకుండా పేదలకు న్యాయమైన పాలన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యన్నా ఉదయ్, మధు, పలువురు సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

